# ఒక తృతీయ సంరక్షణ కేంద్రంలో ఏకీకృత డేటాబేస్‌ను ఉపయోగించి కోవిడ్ అనుమానితుడు/ధృవీకరించబడ్డ కేసుల్లో పరిశీలనాత్మక అధ్యయనాలు

## పెద్దల కొరకు రోగి సమాచార పత్రం

కోవిడ్ 19 అని పిలువబడే కరోనా వైరస్ సంక్రమణ మన దేశంలో చాలా వేగంగా వ్యాపిస్తోంది. ఇప్పటివరకు మనకు తెలిసిన విషయం ఏమిటంటే ఇది ప్రధానంగా శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసే ఒక వైరస్. వ్యాధి సోకిన రోగులలో జ్వరం, దగ్గు మరియు ఊపిరి పీల్చుకోలేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. అయినప్పటికీ పెద్ద సంఖ్యలో సోకిన రోగులు, ఈ లక్షణాలు లేకుండా లేదా తేలికపాటి అస్వస్థతను కలిగి ఉంటున్నారు. చాలా అరుదుగా, రోగులు తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు ఉన్నారు, అటువంటి వారికి ఐసియు ప్రవేశం అవసరం.

కరోనా వైరస్ సంక్రమణ సాపేక్షంగా కొత్త వ్యాధి. వైద్య సంఘాలలో 'ఈ వ్యాధికి పాథో ఫిజియాలజీ, సహజ పద్ధతి మరియు చికిత్సా ఎంపికల గురించి జ్ఞానం' చాలా పరిమితంగా ఉంది. ఈ అధ్యయనంలో పాల్గొనమని మిమ్మల్ని అడిగినట్లయితే, మీరు లేదా కుటుంబ సభ్యులు శ్వాసకోశ సంబంధిత అస్వస్థతతో బాధపడుతున్న రోగి మరియు కోవిడ్ సంక్రమణ ఉన్నట్లు అనుమానించబడడం లేదా ధృవీకరించబడే అవకాశం ఉంది. ఈ వ్యాధి గురించి మరింత మెరుగ్గా తెలుసుకోవడానికి మాకు సహాయపడటానికి వివిధ వైద్య ప్రత్యేకతల క్రింద మా సంస్థలో ప్రణాళిక చేయబడిన పరిశోధన అధ్యయనాలలో పాల్గొనమని మేము మిమ్మల్ని ఆహ్వానించాలనుకుంటున్నాం. మీ భాగస్వామ్యం అనేది భవిష్యత్తులో ఇలాంటి రోగులకు మెరుగైన సంరక్షణను అందించడంలో మాకు సహాయపడుతుంది.

దయచేసి క్రింది సమాచారాన్ని జాగ్రత్తగా చదవడానికి సమయాన్ని కేటాయించండి. మీరు చదివిన సమాచారం స్పష్టంగా లేనట్లయితే లేదా మీకు మరింత సమాచారం కొరకు మమ్మల్ని సంప్రదించవచ్చు. మీరు పాల్గొనాలనుకుంటున్నారా లేదా అని నిర్ణయించుకోవడానికి సమయం తీసుకోండి.

**ఈ పరిశోధన దేని గురించి చేస్తున్నారు?**

మీక కరోనా వైరస్ సంక్రమణ ఉందని మేము అనుమానిస్తున్నాం / లేదా నిర్ధారణ అయినందున ఈ పరిశోధనలో నమోదు చేసుకోవాలని మిమ్మల్ని కోరడం జరిగింది. ఈ పరిశోధనలో మానవ శరీరంపై కోవిడ్

వైరస్ ప్రభావం యొక్క వివిధ అంశాలను చూస్తూ వివిధ శాఖల కింద చేస్తున్న వివిధ అధ్యయనాలు ఉండవచ్చు.

**నేను పాల్గొనవలసి ఉందా?**

నిర్ణయించుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. మేము మీకు అధ్యయనాన్ని వివరిస్తాము. ఈ సమాచార పత్రంలో అదనపు సమాచారం అందుబాటులో ఉంది. మీరు పాల్గొనడానికి అంగీకరించినట్లు చూపించడానికి సమ్మతి పత్రంలో సంతకం చేయమని మేము మిమ్మల్ని అడుగుతాము. మీరు ఏ కారణం చెప్పకుండా, ఏ సమయంలోనైనా ఉపసంహరించుకునే స్వేచ్ఛ మీకు ఉంటుంది. ఇది మీరు స్వీకరించే సంరక్షణ ప్రమాణాన్ని ప్రభావితం చేయదు.

**ఈ అధ్యయనంలో ఏమి చేస్తారు?**

అధ్యయనానికి సమ్మతి ఇచ్చిన తరువాత, మీరు ఈ క్రింది సమాచారాన్ని మాతో పంచుకునేందుకు అంగీకరిస్తున్నారు మరియు మీరు ఆసుపత్రిలో ఉన్న సమయంలో అవసరమైన నమూనాలను తీసుకోవడానికి మాకు అనుమతి ఇవ్వాలి.

1. జనాభా వివరాలు (మీ వయస్సు, లింగం, వైవాహిక స్థితి, సామాజిక ఆర్థిక స్థితి, బస చేస్తున్న ప్రదేశం మొదలైనవి)
2. ఆసుపత్రిని సంప్రదించేందుకు దారితీసే రోగికి సంబంధించిన వివరాలు
3. సంబంధిత వివరాలు
    i. తెలిసిన కరోనావైరస్ సోకిన రోగికి సంబంధించిన ప్రయాణ మరియు బహిర్గతంగా తిరిగిన వివరాలు
    ii. మందులకు సంబంధించిన వివరాలు
    iii. కొమొర్బిడిటీస్ వివరాలు
4. ప్రయోగశాల నమూనాలు

    1. రక్తం: సాధారణ రక్త నమూనాలు కాకుండా, వైరస్ సంబంధిత సంక్రమణకు సంబంధించిన ప్రత్యేక పరీక్షల కోసం రక్తం సేకరించవచ్చు-ఇందులో వైరల్ యాంటీబాడీ స్థాయి, వైరస్ సంబంధిత భారం, రోగనిరోధక ప్రతిస్పందన మరియు అవయవ పనితీరును అంచనా వేయడానికి రక్త పరీక్ష ఉండవచ్చు.
    2. స్వాబ్: శ్వాసకోశ నమూనాలపై RT-PCR పరీక్షలో వైరస్ కనుగొనబడింది. ముక్కు / నోరు మరియు / లేదా శ్వాసనాళాల ద్వారా ఈ నమూనాను సేకరించవచ్చు (ఊపిరితిత్తుల

పరిస్థితి తీవ్రతరం కావడానికి రోగి ఇంట్యూబేట్ చేయబడితే మాత్రమే)

3. రక్తశుద్ధి సమయంలో ద్రవ ప్రవాహం: చాలా అరుదైన పరిస్థితులలో, మూత్రపిండాల వైఫల్యానికి రక్తశుద్ధి ప్రారంభించినట్లయితే, రక్తశుద్ధి సమయంలో తొలగించబడిన ద్రవాన్ని నిల్వ చేసి వైరస్ సంబంధిత పరీక్ష కోసం ప్రాసెస్ చేయవచ్చు.

మీ నుండి సేకరించే రక్తం తక్కువగా ఉంటుందని మరియు మీకు పెద్దగా ఎలాంటి అసౌకర్యం కలిగించదని మేం మీకు భరోసా ఇస్తాం. అన్ని ప్రయోగశాల నమూనా సేకరణలు కూడా అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి.

5. ఇతర పరిశోధనలు:

   మీ ఊపిరితిత్తుల మరియు గుండె పనితీరును జాగ్రత్తగా పర్యవేక్షించడానికి మీరు ఆసుపత్రిలో ఉన్న సమయంలో ఛాతీ X-కిరణాలు / సిటి స్కాన్లు మరియు ఎకోకార్డియోగ్రామ్స్ ((గుండె పనితీరు ప్రతిబింబనం) వంటి రేడియోలాజికల్ ఇమేజింగ్ మోడాలిటీస్ లాంటివి తీయవచ్చు. ఈ పరీక్షలన్నీ హానికరం కానివి అలాగే మీకు బాధ కలిగించవు.

6. ఆసుపత్రిలో మీ చికిత్సకు సంబంధించిన కోర్సు చాలా తరచుగా అనుసరించబడుతుంది మరియు డేటాబేస్‌లో డాక్యుమెంట్ చేయబడుతుంది.
7. డిశ్చార్జి సమయంలో, మీ బిడ్డ ఆరోగ్య పరిస్థితిని టెలిఫోన్ ద్వారా మాట్లాడి అనుసరించవచ్చు.

**నేను చెల్లించాల్సిన అదనపు ఖర్చులు ఏమైనా ఉన్నాయా?**

ఈ అధ్యయనంలో మీరు / మీ బంధువు చెల్లించాల్సిన అదనపు ఖర్చులు ఏమి ఉండవు. అధ్యయనం కోసం అదనంగా చేసే పరీక్షల యొక్క అదనపు ఖర్చులను సంస్థ భరిస్తుంది. ఇది పరిశీలనాత్మక పరిశోధన ప్రాజెక్ట్ కాబట్టి, పాల్గొనడానికి అదనపు చెల్లింపులు / పరిహారం ఇవ్వబడవు.

**పాల్గొనడం వల్ల కలిగే నష్టాలు మరియు ప్రమాదాలు ఏమిటి?**

నమూనా సేకరణ సమయంలో కొంచెం అసౌకర్యానికి గురికావడం తప్పితే, పాల్గొనడంలో ఇతర నష్టాలు లేదా ప్రమాదాలు ఉండవు. స్వాబ్స్ / రక్త నమూనా సేకరణ / ఛాతీ ఎక్స్ రే / ఎకోకార్డియోగ్రామ్ వంటి తెలిసిన వైద్య విధానాలు అనేక దశాబ్దాలుగా ఆచరణలో ఉన్నాయి.

**పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

ఈ అధ్యయనం మీకు (మీరు లేదా మీ కుటుంబ సభ్యులకు) సహాయపడుతుందని మేము వాగ్దానం చేయలేము, కాని అధ్యయనం నుండి మాకు లభించే సమాచారం ఇతర రోగులకు సహాయపడుతుంది మరియు కొత్తగా సంక్రమణ మరియు దానితో సంబంధం ఉన్న ఆరోగ్య సంరక్షణ గురించి బాగా అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది.

**నేను అధ్యయనంలో పాల్గొనడం గోప్యంగా ఉంచబడుతుందా?**

పరిశోధన సమయంలో మీ గురించి సేకరించిన మొత్తం సమాచారం ఖచ్చితంగా గోప్యంగా ఉంచబడుతుంది మరియు ఆసుపత్రి నుండి వెళ్ళిన తరువాత మీ గురించి ఏదైనా సమాచారం అంటే మీ పేరు మరియు చిరునామాను తీసివేయబడుతుంది, తద్వారా రోగిని గుర్తించలేరు.

ఈ అధ్యయనం నుండి వచ్చిన సమాచారం ఎలక్ట్రానిక్ డేటాబేస్‌లో భద్రపరచబడుతుంది అలాగే పాస్‌వర్డ్ తో సంరక్షించబడుతుంది. పరిశోధనా సంకేతాల సమాచారానికి సంబంధించిన పాల్గొనేవారిని గుర్తించే మాస్టర్ జాబితా, పరిశోధకుడు మాత్రమే పొందగలిగే పాస్‌వర్డ్ రక్షిత కంప్యూటర్‌లో ఉంచబడుతుంది.

**నేను అధ్యయనం నుండి వైదొలిగితే ఏమి జరుగుతుంది?**

మీరు అధ్యయనం నుండి వైదొలిగితే, ఇప్పటి వరకు మీ నుండి సేకరించిన మొత్తం సమాచారం మరియు వివరాలు నాశనం చేయబడతాయి అలాగే మీ పేరు అన్ని అధ్యయన ఫైళ్ళ నుండి తొలగించబడుతుంది. ఇది మీ చికిత్సను ఏ విధంగానూ ప్రభావితం చేయదు. అధ్యయనం నుండి వైదొలగడానికి ఎటువంటి జరిమానాలు ఉండవు.

**పరిశోధన అధ్యయనం ఫలితాల ఏమి జరుగుతుంది?**

ఈ పరిశోధన అధ్యయనం యొక్క అన్ని ఫలితాలు కలిపి విశ్లేషించబడతాయి. ప్రచురించడం / ప్రదర్శించడం చేసినట్లయితే ఈ వివరాలు రోగిని ఏ రూపంలోనైనా గుర్తించే అవకాశం ఉండదు.

**పరిశోధనను ఎవరు నిర్వహిస్తున్నారు లేదా బాధ్యత వహిస్తున్నారు?**

ఈ పరిశోధన ప్రాజెక్టుకు వేలూరులోని క్రిస్టియన్ వైద్య కళాశాల నిధులు సమకూరుస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లోని చాలా తక్కువ అధ్యయనాలు బాహ్య నిధుల వనరు ద్వారా నిధులు సమకూర్చవచ్చు.

**మీకు ఏవైనా సందేహాలు లేదా ప్రశ్నలు ఉంటే, ఆరోగ్య నిపుణులు మీ ప్రశ్నలకు కింది సంప్రదింపు నంబర్ ద్వారా ఉచితంగా సమాధానం అందిస్తారు.**

**ఫోన్ నెం**: 9385285975.